క్లుప్తంగా

సుబ్బారెడ్డిని పరామర్శించిన దద్దాల


సుబ్బారెడ్డిని పరామర్శిస్తున్న దద్దాల

కనిగిరిరూరల్: మండలంలోని ఎగువపల్లిలో అనారోగ్య సమస్యతో బాధపడుతున్న వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు పోకల సుబ్బారెడ్డి వైఎస్సార్ సీపీ కనిగిరి నియోజకవర్గ ఇన్‌చార్జి దద్దాల నారాయణ యాదవ్ శనివారం పరామర్శించారు. ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని, త్వరగా కోలుకోవాలని దద్దాల నారాయణ యాదవ్ ఆకాంక్షించారు. జెడ్పీటీసీ మడతల కస్తూరిరెడ్డి, గాండ్లపర్తి ఆదినారాయణరెడ్డి, పోలక సిద్దారెడ్డి, మన్నేపల్లి పేతూరు, రావులపల్లి తిరుపతయ్య, కటికల వెంకట రత్నం, ముల్లంగి శ్రీహరిరెడ్డి, ద్వార శీల శేషిరెడ్డి, చిలకల నారాయణరెడ్డి, పాతకుంట కాశిరెడ్డి, నరాల వెంకటరెడ్డి, రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

349 పొగాకు బేళ్ల తిరస్కరణ

కొండపి: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో శనివారం నిర్వహించిన వేలంలో 349 బేళ్ల తిరస్కరణకు గురైనట్లు వేలం నిర్వహణాధికారి జి.సునీల్ కుమార్ తెలిపారు. క్లస్టర్ పరిధిలోని చోడవరం, ముప్పవరం గ్రామాలకు చెందిన రైతులు 925 బేళ్లను తీసుకురాగా 576 బేళ్లను కొనుగోలు చేశారు. గరిష్ట ధర రూ.282, కనిష్ట ధర రూ.159, సరాసరి ధర రూ.218.90గా నమోదైంది. వేలంలో 24 కంపెనీలు పాల్గొన్నాయి. వేలాన్ని పొగాకు బోర్డు వైస్ చైర్మన్ బొడ్డపాటి బ్రహ్మయ్య సందర్శించారు.

టంగుటూరు: స్థానిక పొగాకు వేలం కేంద్రంలో వేలంలో 304 బేళ్లు తిరస్కరణకు గురైనట్లు వేలం నిర్వహణ అధికారి శ్రీనివాసరావు తెలిపారు. క్లస్టర్ పరిధిలోని చిరుకూరుపాడు, పంగులూరివారిపాలెం గ్రామాలకు చెందిన రైతులు 998 బేళ్లను తీసుకురాగా 684 బేళ్లను కొనుగోలు చేశారు. గరిష్ట ధర రూ.280, కనిష్ట ధర రూ.160 పలికింది.

29న సర్వసభ్య సమావేశం

పీసీపల్లి: మండల సర్వసభ్య సమావేశం ఈ నెల 29న స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు ఎంపీడీఓ హనుమంతరావు తెలిపారు. అధికారులు పూర్తి సమాచారంతో హాజరు కావాలని కోరారు.

అంగన్‌వాడీ కేంద్రాలు అమ్మఒడి లాంటివి

పామూరు: అంగన్‌వాడీ కేంద్రాలు అమ్మఒడి లాంటివని ఐసీడీఎస్ సూపర్‌వైజర్ ఎంవీఎస్ పార్వతి అన్నారు. మండలంలోని డీవీపాలెంలో శనివారం ఈసీసీఈ డే నిర్వహించారు. ఈ సందర్భంగా సూపర్‌వైజర్ పార్వతి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రాల్లో ప్రీస్కూల్ విద్యతో పాటు పోషకాహారం, ఆరోగ్య సంరక్షణ అందిస్తామన్నారు. అనంతరం పిల్లలు, తల్లులతో ప్రతిజ్ఞ చేయించారు.

ఆధార్ కేంద్రాన్ని సద్వినియోగం చేసుకోవాలి

కనిగిరిరూరల్: ఆధార్ కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలని మున్సిపల్ చైర్మన్ ఎస్‌కే అబ్దుల్ గఫార్ అన్నారు. స్థానిక 10వ సచివాలయంలో శనివారం నూతన ఆధార్ కేంద్రాన్ని మున్సిపల్ కమిషనర్ పి.కృష్ణమోహన్‌రెడ్డి, చైర్మన్ అబ్దుల్ గఫార్, వైస్ చైర్మన్‌లు పులి శాంతి గోవర్ధన్‌రెడ్డి, ఆర్ మాణిక్యరావు ప్రారంభించారు. కౌన్సిలర్లు దేవకి రాజీవ్, పులి శ్రీనివాసులరెడ్డి, టీడీపీ నాయకులు తమ్మినేని శ్రీనివాసులరెడ్డి, ఫిరోజ్, మనోజ్ తదితరులు పాల్గొన్నారు.

శ్మశానవాటిక పరిశీలన

కనిగిరిరూరల్: హిందు శ్మశాన వాటిక (కనకగిరి స్వర్గధామం)ను మున్సిపల్ కమిషనర్ పి.కృష్ణమోహన్‌రెడ్డి శనివారం పరిశీలించారు. స్వర్గధామంలో జరిగిన అభివృద్ధి పనులు, జరగాల్సిన పనులు తదితర అంశాలపై కమిటీ నాయకులతో చర్చించారు. శ్మశానవాటికకు అవసరమైన మౌలిక వసతులు, సౌకర్యాల కల్పన తదితర విషయాలను కమిషనర్ దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో కమిటీ నాయకులు దేవకి సుబ్రహ్మణ్యం, సిరుప వెంకట గోవర్ధన్‌రెడ్డి, ముత్యాల శ్రీనివాసులరెడ్డి, సోమిశెట్టి శ్రీనివాసులు, వెంకటేశ్వర్లు, తానిగుండాల శ్రీనివాసులరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

గుడ్ టచ్-బ్యాడ్ టచ్‌పై అవగాహన

పామూరు: గుడ్‌టచ్, బ్యాడ్‌టచ్‌పై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఎస్సై టి.కిషోర్‌బాబు అన్నారు. మండలంలోని బొట్లగూడూరు జిల్లా పరిషత్ ఉన్నతపాఠశాలలో శనివారం పాఠశాల హెచ్‌ఎం సీహెచ్.బాలక్రిష్ణ అధ్యక్షతన విద్యార్థులకు అవగాహన కల్పించారు. గంజాయి, ఇతర మత్తు పదార్థాలకు అలవాటు పడి జీవితాలను, కుటుంబాలను వీధిపాలు చేసుకోవద్దన్నారు. పాఠశాల పూర్వ విద్యార్థి బోడావంశీ సమకూర్చిన ప్రింటర్‌ను హెచ్‌ఎంకు ఎస్సై చేతులమీదుగా అందజేశారు.

పోర్టిఫైడ్ బియ్యంపై అవగాహన

టంగుటూరు: పోర్టిఫైడ్ బియ్యంతో విద్యార్థులకు పోషకాలు పుష్కలంగా లభిస్తాయని ఎంఈఓ 2 బాలాజీ అన్నారు. మండలంలోని జమ్ములపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్వశిక్ష అభియనాన్, వాహిని స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులకు అవగాహన కల్పించారు. సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ రంగారావు, ఎస్ఎస్ఏ జిల్లా కోఆర్డినేటర్ అనిల్, ఇన్‌చార్జి ప్రధానోపాధ్యాయుడు విక్టర్ తదితరులు పాల్గొన్నారు.


ఆరు బయట స్నానం చేస్తున్న విద్యార్థులు


సీఎస్‌పురం ఎస్సీ బాలుర హాస్టల్‌లో కిందపడుకున్న విద్యార్థులు


సింగరాయకొండ బీసీ బాలుర వసతి గృహంలో అరకొరగా ఉన్న బాత్‌రూంలు, మరుగుదొడ్లు

సంక్షేమ హాస్టళ్లలో సమస్యల తిష్ట

సంక్షేమ హాస్టళ్లలో సమస్యలు తిష్ట వేశాయి. అద్దె భవనాలు, ఇరుకు గదులు, నీటి కొరత, అధ్వానంగా మరుగుదొడ్లు..ఇలా చెప్పుకుంటూ పోతే సమస్యలు ఎన్నో. కనీస సౌకర్యాలు కరువై విద్యార్థులు పడుతున్న అవస్థలు అన్నీ ఇన్నీ కావు. ఉన్నతాధికారుల పర్యవేక్షణ కొరవడటంతో వార్డెన్లు ఇష్టారాజ్యంగా వ్యవహరిస్తూ విద్యార్థులను పట్టించుకోవడం లేదు.

- ఇరుకు గదుల్లో విద్యార్థుల నానా పాట్లు
- సక్రమంగా అమలు కాని మెనూ
- కొరవడిన ఉన్నతాధికారుల పర్యవేక్షణ


చిల్ల చెట్ల మధ్య రేకుల గదిలో ఎస్సీ కాలేజీ హాస్టల్


కొండపిలో మూతబడ్డ బిసి బాలుర వసతి గృహం.

కనిగిరిరూరల్/సింగరాయకొండ:

సంక్షేమ వసతి గృహాలు సమస్యలకు నిలయాలుగా మారాయి. నియోజకవర్గంలో 65 శాతం హాస్టళ్లు అద్దె భవనాల్లో కొనసాగుతున్నాయి. కొన్నింటికి సొంత భవనాలు ఉన్నా వాటిలో విద్యుత్, తాగు, వాడుక నీరు సక్రమంగా లేక.. విద్యార్థులు పడుతున్న అవస్థలు వర్ణనాతీతం. కొన్ని హాస్టల్స్‌లో మరుగుదొడ్లకు తలుపులు లేవు. మరికొన్ని చోట్ల విద్యార్థులంతా ఆరుబయట బోర్ల వద్ద స్నానాలు చేస్తున్నారు. విద్యార్థులు కప్పుకునేందుకు కనీసం దుప్పట్లు కూడా పంపిణీ చేయలేదు. కాస్మోటిక్ చార్జీలు రాక విద్యార్థులు అవస్థలు పడుతున్నారు. రేకుల గదుల్లో చాలచాలనీ ఇరుకు గదుల్లో పడుకుంటున్నారు. ఇక హాస్టల్‌లో ఉండే విద్యార్థులకు, రోల్‌కు ఏమాత్రం సంబంధం ఉండటం లేదు.

☛ కనిగిరి పట్టణంలోని నాగులచెరువు సమీపంలోని కాలేజీ బాలుర హాస్టల్స్ చిల్లకంపల మధ్య అధ్వానంఘా ఉంది. మురుగునీరు పోయే పరిస్థితి లేదు. రేకుల గదుల్లో కిటికీలకు తలుపులు లేక, ఫ్యాన్లు తిరగడం లేదు. రాత్రిళ్లు ప్రాంగణంలో పాములు తిరుగుతున్నాయి. మరుగుదొడ్లు లేకపోవడంతో విద్యార్థులు చిల్లచెట్లల్లోకి బయటకు మగ్గు, వాటర్ బాటిళ్లు పట్టుకుని పోవాల్సిన దుస్థితి. వర్షం పడితే రేకులన్నీ కారుతున్నాయని విద్యార్థులు వాపోయారు. ఇక కొత్తపేటలో బీసీ కాలేజీ హాస్టల్స్‌లో రేకుల గదులు కావడంతో విద్యార్థు అవస్థలు వర్ణణాతీతం. వర్షం కురిస్తే భయాందోళనతో బిక్కు బిక్కుమంటు కాలం వెళ్లదీస్తున్నారు. బీసీ కాలేజీ బాలికల హాస్టల్‌లో చాలిచాలనీ ఇరుకు రేకుల గదుల్లో కనీస మౌలిక వసతులు లేక విద్యార్థులు అల్లాడుతున్నారు. వేలకు వేలు అద్దెలు చెల్లిస్తున్నా.. హాస్టల్స్‌కు భవనాలు ఇవ్వడం లేదనే సాకులు చూపిస్తూ.. ఎస్సీ, బీసీ వెల్ఫేర్ శాఖ ఉన్నతాధికారులు పర్సంటేజీలకు కక్కుర్తి పడి విద్యార్థులకు ఆరోగ్యాన్ని పట్టించుకోవడం లేదనే విమర్శలున్నాయి.

☛ కనిగిరిల మండలంలోని ఆనంద నిలయంలో విద్యార్థులకు దుప్పట్లు, కాస్మోటిక్ చార్జీలు ఇవ్వలేదు. బీసీ బాలుర -2 వసతి గృహం అద్దె భవనం కావడంతో విద్యార్థులు రేకుల గదుల్లో పడుకున్నారు. అన్నం ముద్ద ముద్దగా ఉంటుంది, పాడైపోయిన చిక్కీలు ఇచ్చారని విద్యార్థులు తెలిపారు. దుప్పట్లు లేక నేలపైనే చలికి వణుకుతు పడుకుటున్నారు. బీసీ బాలుర-1 హాస్టల్‌లో మరుగుదొడ్లకు తలుపులు లేవు. కిటికీలకు దోమతెరలు చిరిగిపోయాయి. పురాతన భవనం కావడంతో పెచ్చులూడి భయంకరంగా తయారైంది. ఎస్టీ గిరిజన గురుకుల పాఠశాలలో తరగతి గదుల తలుపులు పగిలిపోయాయి. సరిపడ మరుగు దోడ్లు లేవు. విద్యార్థులు నేలపైనే కూర్చుని చదువుకుంటున్నారు. వంట గది ఇరుకుగా ఉంది. ప్రభుత్వ బాలికల వెనుబడిన తరగతుల సంక్షేమ శాఖ హాస్టల్‌లో రోల్‌కు తగ్గ విద్యార్థులు కన్పించలేదు. పాత భవనం కావడంతో సరైన సౌకర్యాలు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.

☛ వెలిగండ్ల మండలంలోని ఒక ఎస్సీ, ఒక బీసీ హాస్టల్స్ ఉన్నాయి. అద్దెభవనంలో కొనసాగుతున్నాయి. మరుగుదొడ్లు లేక విద్యార్థులు ఇక్కట్లు పడుతున్నారు.

☛ పామూరులో ఒక బీసీ, ఒక ఎస్సీ హాస్టల్ ఉన్నాయి. రెండు హాస్టళ్లకు రెగ్యులర్ వార్డెన్‌లు లేరు. ఇన్‌చార్జ్ వార్డెన్‌లు కావడంతో పూర్తి స్థాయిలో పర్యవేక్షణ కరువైంది. పామూరు ఎస్సీ బాలుర వసతి గృహానికి వాచ్‌మెన్ లేరు. ఈ హాస్టల్‌లో బెడ్స్ లేకపోవడంతో విద్యార్థులు నేలపైనే నిద్రిస్తున్నారు. దుప్పట్లు ఇవ్వలేదు. విద్యార్థులకు సరిపడా గదులు లేకపోవడంతో ఇరుకు గదుల్లో విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు.

☛ సీఎస్‌పురం మండలంలో మొత్తం 4 సంక్షేమ హాస్టళ్లు దశాబ్ద కాలంగా అద్దె భవనాల్లోనే నడుస్తునానయి. చాలీ చాలని అద్దెభవనాల్లో, వసతుల లేమితో నడుస్తున్నాయి. ఏ హాస్టల్‌లోనూ బెడ్లు లేకపోవడంతో విద్యార్థులు నేలపైనే నిద్రించాల్సిన పరిస్థితి. ఎస్సీ హాస్టల్‌లో ఒకే ఒక్క మరుగుదొడ్డి ఉండగా అది కూడా నిరుపయోగంగా ఉంది. ఎస్సీబాలుర వసతిగహంలో మరుగుదొడ్లు లేక విద్యార్థులు బహిర్భూమికి బయటకు వెళ్లాల్సిన పరిస్థితి ఉంది. ఆరుబయటే స్నానాలు చేస్తున్నారు.

☛ పీసీపల్లి ఎస్సీ హాస్టల్ అద్దె భవనంలో నడుస్తోంది. బెడ్లు లేకపోవడంతో 70 మంది విద్యార్థులు నేలపైనే పడుకుంటున్నారు. మరుగుదొడ్లు లేకపోవడంతో విద్యార్థులు బహిర్భూమికి బయటకు వెళ్లాల్సి వస్తోంది.

☛ హనుమంతునిపాడు ఎస్సీ హాస్టల్ వసతి గృహంలో కనీస వసతులు లేవు. 100 మంది విద్యార్థులు ఉన్నారు. స్నానపు గదులు లేకపోవడంతో ఆరు బయటే స్నానాలు చేస్తున్నారు. 100 మందికి రెండు మరుగుదొడ్లే ఉండగా అవి అధ్వానంగా ఉన్నాయి. అద్దె భవనం, రేకుల షెడ్ కావడంతో రాత్రిళ్లు చలికి వణుకుతున్నారు. దుస్తులు, దుప్పట్లు ఇవ్వలేదు.

సింగరాయకొండ: వసతి గృహాల్లో కనీస వసతులు కరువై విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. నియోజకవర్గంలో 13 వసతి గృహాలు ఉన్నాయి. వీటిలో 7 బీసీ బాలబాలికలు, 6 ఎస్సీ బాల బాలికల వసతి గృహాలు ఉన్నాయి. ప్రస్తుతం 5 వసతి గృహాలు మూతపడగా, ఏడు వసతి గృహాలు పనిచేస్తున్నాయి. ఒక వసతి గృహం విద్యార్థులు లేక మూతబడే దశకు చేరింది. ఎస్సీ, బీసీ వసతి గృహాల్లో విద్యార్థులకు దుప్పట్లు, బెడ్‌షీట్స్, కాస్మోటిక్స్ చార్జీలు, రాత పుస్తకాలు ఇవ్వటం లేదు. ఎస్సీ వసతి గృహం విద్యార్థులకు చిక్కీలు నేటి వరకు ఇవ్వలేదు. మెనూ అమవు కావడం లేదు. మంచి నీటి క్యాన్లను సమీపంలోని వాటర్‌ప్లాంట్ నుంచి మోసుకొస్తున్నామని విద్యార్థులు వాపోతున్నారు. ఎస్సీ వసతి గృహాల్లో మంచాలు లేక విద్యార్థులు నేలపైనే పడుకుంటున్నారు. బీసీ బాలుర వసతి గృహంలో మంచాలు ఉన్నా ఎత్తు ఎక్కువగా ఉండటంతో వాటిని వినియోగించడం లేదు.

☛ ఎస్సీ బాలుర వసతి గృహంలో ఈ ఏడాది కేవలం 9 మంది విద్యార్థులు మాత్రమే ఉన్నారు. వసతి గృహంలో మంచాలు లేక నేలపైనే పడుకుంటున్నారు. బీసీ బాలుర వసతి గృహం రేకులతో నిర్మించిన అద్దె భవనంలో నిర్వహిస్తున్నారు. వసతులు లేక విద్యార్థులు ఇబ్బందులు పడుతున్నారు. బీసీ బాలుర, బాలికల కాలేజీ వసతి గృహాలకు రూ.10.50 లక్షల చొప్పున నిధులను కలెక్టర్ అన్సారియా సీసీఎస్ గ్రాంటు ద్వారా మంజూరు చేసి సుమారు ఆరునెలలు కావస్తున్నా నిధులు మాత్రం విడుదల కాలేదు. బీసీ బాలుర కాలేజీ వసతి గృహంలో వాటర్‌ప్లాంట్ మరమ్మతులకు గురైంది. మరుగుదొడ్లు, బాత్‌రూమ్‌ల డోర్లు ధ్వంసం అయ్యాయి. కుళాయిలు మరమ్మతులకు గురయ్యాయి. ఎస్సీ కాలేజీ బాలుర, బాలికల వసతి గృహాలు విద్యార్థులు లేక మూతబడ్డాయి. బీసీ కాలేజీ బాలుర వసతి గృహంలో ఏడాది విద్యార్థుల నుంచి కేవలం 5 దరఖాస్తులు మాత్రమే రావడంతో వసతి గృహం నిర్వహించాలా మూసేయాలా అన్న సందిగ్ధంలో ఉన్నామని అధికారులు తెలియజేస్తున్నారు.


పామూరు బీసీ హాస్టల్‌లో నిరుపయోగంగా ఉన్న బెడ్స్

☛ పొన్నలూరు ఎస్సీ బాలుర వసతి గృహంలో సరైన వసతులు లేకపోవడంతో విద్యార్థులు చేరకపోవటాన్ని ఆసరాగా తీసుకున్న కూటమి ప్రభుత్వం గత ఏడాది గృహాన్ని శాశ్వతంగా మూసివేసింది. దీనిపై దళిత సంఘాలు ప్రభుత్వానికి విజ్ఞప్తి చేసినా ప్రయోజనం లేదని విద్యార్థుల తల్లిదండ్రులు ఆరోపిస్తున్నారు.

☛ కొండపి బీసీ, ఎస్సీ బాలుర వసతి గృహాలు పాత భవనాలలో నిర్వహింస్తుడం, ఊరికి దూరంగా ఉండటం, వసతి గృహాల పరిసరాలు అధ్వాన్నంగా ఉండటంతో విద్యార్థులు చేరేందుకు ఆసక్తి చూపకపోవటంతో అవి మూతబడ్డాయి. ప్రస్తుతం ఎస్సీ బాలుర వసతి గృహంలో ఒక గదిని ఏఎస్ డబ్ల్యూ కార్యాలయంగా ఉపయోగిస్తున్నారు.

☛ జరుగుమల్లి బీసీ బాలికల వసతి గృహాన్ని ఇటీవల సుమారు రూ.10.50 లక్షలతో మరమ్మతులు చేశారు. వాటర్‌ప్లాంట్, బోరు పనిచేయక నిరుపయోగంగా ఉన్నాయి. బయట నుంచి ట్యాంకర్ల ద్వారా తాగునీటిని తెప్పిస్తున్నారు. ఒక్కోసారి నీరు ఆలస్యమవుతుందని, ఆ సమయంలో ఇబ్బందులు పడుతున్నామని విద్యార్థినులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. వసతి గృహానికి వచ్చే చిక్కీలు నాణ్యతగా లేవని విద్యార్థులు చెబుతున్నారు. ఇక్కడ నామమాత్రంగా పనులు చేసి కాంట్రాక్టర్ నిధులు స్వాహా చేశారన్న విమర్శలు వినిపిస్తున్నాయి.

☛ మద్దిపూడి మండలం కాకర్ల ఎస్సీ బాలుర వసతి గృహంలో విద్యార్థులు నీటికి ఇబ్బందులు పడుతున్నారు. మంచాలు లేక నేలపై పడుకుంటున్నారు. దోమల బెడద అధికంగా ఉంది.

☛ టంగుటూరు బీసీ గురుకుల పాఠశాలలో సుమారు 300 విద్యార్థులు ఉన్నారు. బాత్‌రూములకు తలుపులు లేక ఇబ్బందులు పడుతున్నారు. మంచాలు లేకపోవడంతో నేలపైనే నిద్రిస్తున్నారు. గదుల్లో లైట్లు సక్రమంగా లేవు. జ్యోతిరావ్ పూలే బాలికల గురుకుల పాఠశాలలో మంచాలు లేక విద్యార్థులు నేలపైనే పడుకుంటున్నారు.


సింగరాయకొండ బీసీ కాలేజీ బాలుర వసతి గృహంలో మరుగుదొడ్ల తలుపులు దుస్థితి


ఎస్టీ హాస్టల్‌లో పగిలిని తలుపులు


సింగరాయకొండ: బీసీ కాలేజీ బాలుర మరమ్మతులకు గురైన వాటర్‌ప్లాంట్

ప్రభుత్వ మోసాలు ఎండగడదాం


బాబు షూరిటీ-మోసం గ్యారంటీ వాల్‌పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న నేతలు

సింగరాయకొండ: కూటమి ప్రభుత్వం ఎన్నికల్లో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా చేస్తున్న మోసాలను ప్రజలకు తెలియజేసేలా ఇంటింటి ప్రచారం నిర్వహించాలని వైఎస్సార్ సీపీ ఇంటలెక్చువల్ ఫోరం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి డాక్టర్ బత్తుల అశోక్‌కుమార్‌రెడ్డి అన్నారు. మండలంలోని పాకలలో శనివారం రాత్రి బాబు ష్యూరిటీ-మోసం గ్యారంటీ, పార్టీ గ్రామ విస్తృతస్థాయి సమావేశం నిర్వహించారు. పార్టీ అధ్యక్షుడు మసనం వెంకట్రావు మాట్లాడుతూ ఆడబిడ్డ నిధి అమలు చేయాలంటే రాష్ట్రాన్ని అమ్మాలని మంత్రి అచ్చెన్నాయుడు చెప్పడాన్ని బట్టి మహిళలను ఏ విధంగా మోసం చేస్తున్నారో అర్థమవుతుందన్నారు. ఎంపీటీసీ గోళ్లమూడి అశోక్‌కుమార్‌రెడ్డి మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం మోసాలను ప్రజలకు తెలియజేయాలన్నారు. పార్టీ ఎగ్జిక్యూటివ్ సభ్యుడు కేశవరపు కృష్టారెడ్డి మాట్లాడుతూ గ్రామాల్లో కలిసికట్టుగా పార్టీ బలోపేతానికి కృషి చేయాలన్నారు. అంతకుముందు వైఎస్సార్, కోటారెడ్డి విగ్రహాలకు నివాళులర్పించారు. సీనియర్ నాయకుడు గోళ్లమూడి సుందరరామిరెడ్డి మృతికి నివాళులర్పించారు. పార్టీ నాయకులు బల్లెల ప్రభాకరరెడ్డి, గొల్లపోతు గోవర్ధన్, తాతయ్య, వాయిల పున్నయ్య, వాయిల బుజ్జమ్మ, ఈతముక్కల మాధవరావు, షేక్ పర్వీన్, రాపూరి ప్రభావతి, పఠాన్ రియాజ్,షేక్ మహమ్మద్‌బాషా, నరేంద్రరెడ్డి, సుదర్శి వెంకట్రావు, షేక్ సుల్తాన్, ఆనందరావు, ఎంపీటీసీలు కోడూరి అంకయ్య, ఏపూరి శ్రీనివాసులు,పాలెపు మాధవరావు, కుర్రు ప్రసన్న, బత్తుల భాస్కరరెడ్డి తదితరులు పాల్గొన్నారు.


చిలంకూరులో క్యూఆర్ కోడ్‌ను ఆవిష్కరిస్తున్న నేతలు

మద్దిపూడి: మండలంలోని చిలంకూరు గ్రామంలో వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఇనకొల్లు సుబ్బారెడ్డి ఆధ్వర్యంలో బాబు షూరిటీ..మోసం గ్యారంటీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అధికారంలోకి వచ్చి ఏడాది దాటినా ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీని సక్రమంగా అమలు చేయలేదన్నారు. ఎన్నికలకు ముందు అలివిమాలిన హామీలిచ్చి అధికారంలోకి వచ్చిన ప్రజలను నిలువునా మోసం చేశారన్నారు. జెడ్పీటీసీ మాకినేని సుధారాణి వెంకట్రావు, మండల పరిషత్ కోఆప్షన్ సభ్యుడు కె.ఇజ్రాయేల్, సర్పంచ్ ఎం.బ్రహ్మయ్య, రైతువిభాగం అధ్యక్షుడు బి.నాగేశ్వరరావు, నియోజకవర్గ ఎంప్లాయిస్ అండ్ పెన్షనర్స్ విభాగం అధ్యక్షుడు కృష్ణమూర్తి, మండల ఆర్టీఐ విభాగం అధ్యక్షుడు బండి వెంకటరెడ్డి, మండల ప్రచార కమిటీ అధ్యక్షుడు ఎ.తిరుపాలు, మండల ఎస్టీ సెల్ అధ్యక్షులు శ్రీరామ్ రమణయ్య,మండల కల్చరల్ విభాగం అధ్యక్షులు జీ. బాలఆంజనేయులు గ్రామ నాయకులు పాల్గొన్నారు.

మాల్యాద్రిరెడ్డి మృతి తీరని లోటు


భౌతికకాయంవ ద్ద నివాళులర్పిస్తున్న ఇన్‌చార్జ్ దద్దాల, నాయకులు

పామూరు: వైఎస్సార్ సీపీ సీనియర్ నాయకుడు పోలు మాల్యాద్రిరెడ్డి(55) మృతి పార్టీకి తీరనిలోటని పార్టీ కనిగిరి ఇన్‌చార్జ్ డాక్టర్ దద్దాల నారాయణయాదవ్ అన్నారు. మండలంలోని లక్ష్మీనరసాపురం గ్రామానికి చెందిన పోలు మాల్యాద్రిరెడ్డి అనారోగ్యంతో శుక్రవారం మృతిచెందాడు. శనివారం మృతుని నివాసానికి వెళ్లిన పార్టీ ఇన్‌చార్జ్ డాక్టర్ దద్దాల నారాయణయాదవ్, పార్టీ మండల అధ్యక్షుడు గంగసాని హుసేన్‌రెడ్డి, జెడ్పీటీసీ చప్పిడి సుబ్బయ్య భౌతికకాయానికి నివాళులర్పించారు. మృతుని కుమారుడు పోలు మోహన్‌ను ఓదార్చి అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కల్లూరి రామిరెడ్డి, గట్లా విజయభాస్కర్‌రెడ్డి, సర్పంచ్ మన్నేపల్లి విజయ్‌శేఖర్, జొన్నలగడ్డ గోవిందయ్య, శ్రీరాం శ్రీనివాసులు, జక్కు కృష్టారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై అవగాహన అవసరం

టంగుటూరు: సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలని ఎస్సై నాగమల్లేశ్వరరావు అన్నారు. మల్లవరప్పాడు ఎస్సీ కాలనీలో సైబర్ నేరాలపై గ్రామస్తులకు అవగాహన కల్పించారు. ఓటీటీల పేరుతో బ్యాంక్ అకౌంట్‌లో నగుదు దోచేస్తున్నారని, మొబైల్ ఫోన్లకు మెసేజెస్, ఓటీపీలు వస్తే ఎవరికి చెప్పకూడదన్నారు. మైనర్లు వాహనాలు నడిపితే యజమానిపై కేసు నమోదు చేస్తామన్నారు.

అసాంఘిక కార్యకలాపాలపై ఉక్కుపాదం

కొండపి: సర్కిల్ పరిధిలోని అసాంఘిక కార్యకలాలపై ఉక్కుపాదం మోపాలని కొండపి సీఐ జి.సోమశేఖర్ సిబ్బందికి సూచించారు. స్థానిక పోలీస్‌స్టేషన్‌లో సిబ్బందికి డ్రిల్, గ్రీవెన్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా సీఐ సిబ్బంది ఆరోగ్య పరిస్థితి తెలుసుకొని వ్యాయామం చేస్తూ ఫిట్‌గా ఉండాలని సూచించారు. ఉద్యోగపరంగా ఏమైనా సమస్యలుంటే నా దృష్టికి తీసుకువస్తే ఎస్పీతో మాట్లాడి పరిష్కరిస్తామని తెలిపారు. ఇసుక అక్రమ రవాణా, గంజాయి, పేకాట కోడి పందేలు వంటివి నిర్వహించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని, అటువంటి వారిపై నాన్ బెయిల్‌బుల్ కేసులు నమోదు చేయాలని ఆదేశించారు. ఫ్రెండ్లీ పోలీసింగ్ వ్యవస్థతో ప్రతి ఒక్కరితో స్నేహ పూర్వక వాతావరణం కలిగి ఉండాలని సూచించారు. కొండపి ఎస్సై ప్రేమ్‌కుమార్, మద్దిపూడి ఎస్సై రమేష్ బాబు, పొన్నలూరు ఎస్సై అనూక్, ఏఎస్సైలు కోటేశ్వరరావు, అంకారావు, సిబ్బంది పాల్గొన్నారు.

వైఎస్సార్ సీపీ అనుబంధ విభాగాల నియామకం

కనిగిరిరూరల్: వైఎస్సార్ సీపీ అధినేత, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆదేశాల మేరకు పార్టీ అనుబంధ విభాగాలను నియమించారు. రైతు విభాగం కనిగిరి మండల కమిటీ అధ్యక్షునిగా ముల్లంగి శ్రీహరిరెడ్డి, ఉపాధ్యక్షునిగా సంగు కృష్టారెడ్డి, రెక్కల మాలకొండారెడ్డి, జనరల్ సెక్రటరీలుగా నరాల వెంకటరెడ్డి, రావులపల్లి తిరుపతయ్య, గంగసాని రామసుబ్బారెడ్డి, సెక్రటరీలుగా మాలపాటి మాల్యాద్రి, మునగల చిన బ్రహ్మారెడ్డి, సిద్దవు రెడ్డి వెంకట నర్సయ్య, దేవిరెడ్డి నారాయణరెడ్డి, సైకం పెద కాశిరెడ్డి, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌లుగా అడకా రమణయ్య, నల్లదిమ్మె వెంకటరెడ్డి, మూలే శ్రీనివాసులరెడ్డి, పగడాల తిరుపాలు, పల్లావుల మురళీలను నియమించారు. అంగన్‌వాడీ విభాగం కనిగిరి మండల కమిటీ అధ్యక్షునిగా అంకిరెడ్డి రజనీ, ఉపాధ్యక్షునిగా మర్రి రజిత, నేలటూరి సాలమ్మ, జనరల్ సెక్రటరీలుగా ఆర్ సునీత, పాశం రేణుక, బత్తుల ఆదిలక్ష్మీ, సెక్రటరీలుగా పచ్చవ సుజాత, చల్లగాలి ప్రసన్న, మాలపాటి అనుషా, గుండా సుభాషిణి, ఆలూరి భాగ్యమ్మ, ఎగ్జిక్యూటివ్ మెంబర్‌లుగా అంకేపల్లి శ్యామల, పగడాల నాగమల్లేశ్వరి, నరాల జమలమ్మ, దేవిరెడ్డి నారాయణమ్మ, పోలక వరమ్మ, నరాల రత్తమ్మ, మేడా స్వాతిరెడ్డిలను నియమించారు.